Allenburys

FAMOUS PRODUCTS

ఆలెన్ అండ్ హాన్‌బరీస్‌వారి పెక్కు సరకులు యిదివరకు నలెనే తృప్తికరముగా ఇండియాలో మిత్రులకింకాలభించుచున్నవి. యుద్ధకాలంలో రవాణాలు మితపరుపబడి కొన్నచోట్ల అసలే వీలులేకపోయినా, పరిస్థితులు చక్కబడటంతోటే సప్లైలు మామూలుగా సాగింపబడుటకు అన్ని ప్రయత్నాలు చేయబడును.

Allenburys

FOODS • FEEDERS • RUSKS
MALIBORANGE • BYNIN AMARA
PASTILLES • LXXIII • CASTOR OIL

Allen & Hanburys, Ltd.
(Incorporated in England)
CLIVE BUILDINGS, CALCUTTA

మదనకామేశ్వర లేహ్యం

మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, పుక్కిటపట్టము, అతిమూత్రము హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 రుపాయల డబ్బీ రు. 2/- అ. పి. 10/- అ. క్యాలలాగు ఉచితము.

పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)
మదరాసు (రాంచి)—7, పీనమొదలిపిది, జార్జి టా5.
పెల్టు టాకీస్ ఎదురుగ.

Emergency call

The I.A.M.C. urgently needs Licentiates

The army offers scope for specialization in all branches of surgery and medicine with improved facilities for professional and technical training.

Qualifications: Applicants must be fit for active military duty, below 45 years of age and possess the L.C.P.S., L.S.M.F., L.M.F., L.M.P. or an equivalent medical qualification, entitling them to be registered medical practitioners.

Licentiates receive their commissions direct into the Indian Land Forces and are posted to the I.A.M.C.

"A" CLASS SERVICE: Provides for general service and an opportunity for service overseas. Pay Rs. 400 p.m. for 2nd Lieuts. to Rs. 1,350 p.m. for Lieut.-Colonels.

"B" CLASS SERVICE: For service within Indian limits. Maximum promotion to rank of Captain. Pay from Rs. 250 p.m. for 2nd Lieuts. to Rs. 550 p.m. for Captains.

SPECIAL PAY AND ALLOWANCES to officers of either "A" or "B" class service:-

Antedate of Commission up to 2½ years reckoning for pay and promotion at the rate of 3 months for every year of professional experience. *Specialist Pay* amounting to Rs. 100 p.m. *Charge or Command Pay* from Rs. 30 to Rs. 240 p.m. *Outfit Allowance* Rs. 733. *Gratuities* one month's average pay for each completed year of service. *Pensions* Disability, Family and Widows' Pensions, as laid down by Regulations for I.A.M.C.

Full particulars and application forms obtainable from:-The head of the Provincial Medical Department. (Surgeon-General or Inspector General of Civil Hospitals) or the Director-General Indian Medical Service, New Delhi, or from Officers Commanding, Indian Military Hospitals or the Director of Medical Services, G.H.Q. New Delhi.

Indian Army Medical Corps

Full particulars and application forms obtainable from the head of the Provincial Medical Department (Surgeon-General or Inspector-General of Civil Hospitals) or the Director-General, Indian Medical Service, New Delhi, or from Officers Commanding Indian Military Hospitals or the Director of Medical Services, G.H.Q., New Delhi.

AAA 1029

[కథ]

నిజం చెబితే—

శ్రీ క్రొవ్విడి లక్ష్మన్న

ప్రొఫెసరు ప్రకాశరావంటే తెలియనివాడు లేడు, అంత మహాపట్నంలో కూడాను. స్కూలువైపులు చదువుతూ ఎప్పుడు కాలేజీపెట్లు ఎక్కుతానా అని ఉవ్విళ్లూరే కుర్రవాడికి మొదలు ఎం. ఏ పరీక్షకి కూర్చోబోయే ఘనాఘనవిద్యార్థివరకూ అందరూ ఆయన్ని అతిభక్తిగౌరవాలతో చూస్తారు. ప్రొఫెసరుకి అంతపేరు రావడానికి కారణాలుగూడా ఉన్నాయి. అవన్నీ తెలియనివిషయం లేదు. తనకాలేజీలోనే కొన్నిక్లాసులకి యింగ్లీషు, మరికొన్ని క్లాసులకి దేశచరిత్రా, ఇంకొన్నిటికి ఆర్థికశాస్త్రం, వేరేకొన్నింటికి తర్కవేదాంతాలూ చెప్పడమేకాకుండా, ప్రక్కనున్న "లా" కాలేజీలో న్యాయశాస్త్రోపన్యాసాలుగూడా యిస్తూండేవాడు వారానికి కొన్నిగంటలు. ఈయన ఉపన్యాసం ఒకమారు విన్నవాడు "ఫలానా విషయం ప్రకాశరావుగారే చెప్పాలి, చదువుకి సార్థకత ఇప్పుడే సిద్ధిస్తుంది" అంటాడు. ఇన్ని సంగతులు యింత సూక్ష్మంగా ఎలాగ సంగ్రహించేడా అని విస్తుబోవనివాళ్లులేరు. పైగా ప్రకాశరావు అమెరికా, ఇంగ్లండు, జర్మనీ మొదలయిన దేశాల్లో అభ్యున్నతే మయిన గురుకులనీ పట్టాలనీ పొందేడు, అక్రతాంబూలాలు గోను. విదేశీయపత్రికలు ఎన్నో ఈయనవ్యాసాల్ని నేటికీ యాచిస్తూఉంటాయి. ప్రజానీకానికి ఈయనంటే వ్యామోహంకలగడానికి యింకోకారణంగూడా ఉంది. ఉపాధ్యాయుడు - శిష్యుడు అనే భేదమే లేదు ఆయనకి. ఆయనక్లాసు "కాఫీహౌసు"లాగ ఉండేది; మేజాలమీద పుస్తకాలకి బదులుగా కాఫీకప్పులూ బిస్కత్తులూనూ. రిఫరెన్సుపుస్తకాలకర్లు మాత్రమే యిచ్చి హాట్లో యేముందో చెప్పేవాడు కాదు. లైబ్రరీలలోకారికి విషయం పర్యవేక్షణంగా క్లాసుల్లో చెప్పడం వృథాకాలహరణం అనేవాడాయన. ఫలానాపుస్తకాల్లో ఫలానాప్రకరణాలు చదువుకోమని చెప్పి, తాను విదేశాల్లో చదువుతూన్నప్పుడు తన ప్రొఫెసరు ఆయన రచయితల్ని ఎలాగ విమర్శించేడో, తాను స్వంతంగా చేసిన పరిశోధనలో యిదంతా చెప్పేవాడు. తన అభిప్రాయాలు చాలా అద్భుతజనకంగా ఉండడంచేతా, అటువంటిఅమూల్యవాక్యాలు మరితరకాలేజీలలోనూ చెప్పకపోవడంచేతా, చాలామట్టుకు ఫస్టుక్లాసులన్నీ ఈయనశిష్యులకే వస్తూఉండేవి. అంతేకాదు ఆయన్ని "జీనియస్" అనేవారు.

ప్రపంచంలో యించుమించుగా ప్రతీ మేధావికీ యేదో ఒకవికారం ఉంటుంది. కాబోలు! న్యూటను తన ప్రాణాల నయినా యిచ్చేవాట్లగాని తన పెంపుడుపిల్లలకి ఈ ఈతబుద్ధిమాత్రమయినా యిబ్బంది కలగనిచ్చేవాడు కాట్ట. ప్రకాశరావుగారి వికారం మరోవిధంగా పరిణమించేది. ఒకసారి ఓ పెద్దతర్కపండితుడు ఏదో సందేహనివారణ చెయ్యమనేదానికి, అతను నోరు విప్పివిప్పకుండానే, "అయ్యా, తమరు చెప్పబోయే విషయం చిరకాలంనుంచీ వింటున్నాను. అందులో విషయమే లేదు కనక సందేహానికి అసలు తావు లేదు. ఇహ మీరు మౌనం భావంపహించండి." అని కర్రవిరిచినట్టుగా అనేశాడు. వెంటనే ఫలానా పుస్తకాల్లో ఫలానా ప్రకరణాల్లో ఈరాద్ధాంత సిద్ధాంతాలన్నీ జరిగి ఫలానాలాగ తీర్పుకి వచ్చేయని చెప్పేడనుకోండి. కాని, అంతేశ్వరగా చెప్పి చెప్పకుండానే చెప్పబోయేవిషయం గ్రహించే సూక్ష్మబుద్ధి యితని కుందని అవతలవాడి కెలాగ తెలియడం? సంసుమాయించిపోతేడు. మరో మాటు ఓ విద్యార్థి తండు ఆంగ్లపదాలకి ప్రయోగభేదం అడిగేసరికి "మీనాన్నగారు అనడానికి బదులుగా నీ అమ్మనుగడు అంటే ఎలాగ వుంటుం"దని నోటికి తాళం వేశాడు.

అయినా తనవిద్యార్థులంటే ఈయనకి అవ్యాజప్రేమ. పరీక్షరోజుల్లో ఒక బీద విద్యార్థికి అస్వస్థతగా నున్నాడని తెలిసి తగినచికిత్స తాను చేయించడమే కాకుండా, పరీక్షలన్నాళ్లూ తన మోటరుకారు ప్రత్యేకించి వాడికోసమని వదిలేశాడు. మొత్తంమీద ఈయనపేరు చెప్పినా, యీయన క్లాసన్నా మహారసవంతంగానూ, సుకోరంజకంగానూ ఉండేది.

ఇలాగ ఉంటూ ఉండగా, ఆకాలేజీ ప్రిన్సిపాలు ఇంగ్లండు వెళ్లేడు ఎందుకోసం. ఇంతట్లోకే క్రొత్త సంవత్సరం రావడం, దాంతోపాటు బిరుదులపట్టీ నెలువడడం కూడా జరిగేయి. అందులో ప్రిన్సిపాలుగారికి రావుబహద్దరుబిరుదు వచ్చింది. ఇహనేం? ఆనాడు కాలేజికి సెలవు. ప్రిన్సిపాలుగారికి ఈ గౌరవం లభించినందుకు వారి సభినందిస్తూ ఒక కేబిల్ యివ్వడానికని ప్రొఫెసర్సు సమావేశం ఏర్పరచేరు సాయంత్రం. సభకి అందరూ వచ్చేరు. పెద్ద పెద్ద ఉపన్యాసాలిచ్చి తమ తమ ఆమోదాన్ని తెలుపుకుచేరారు. మామూలుగా జరిగే తంతూ అంతేను. తన అలవాటు ప్రకారం ప్రకాశరావుగారు ఓ మూల కూర్చోడంవల్ల ఆయన టర్ను చివరకిగాని రాలేదు. "ఏవండీ, ప్రకాశరావుగారూ! ఈ విషయం మీకుగూడా అంగీకారమేగా?" అన్నా దన్నతుడు.

అంతటితో పోనిస్తాడూ ప్రొఫెసరు? కుర్చీలోనుంచి లేచి వెళ్లి ప్లాటుఫారం ఎక్కి చిన్న దగ్గు దగ్గి గొంతుక సవరించుకుని కెమ్మెటిగా ప్రారంభించేడు. "అయ్యా! నాకు సహాయపడ్డవాణ్ణి నేనూ బహూకరించడం సహజం. అలాగ్గానే సర్కారు నాఖుశీలో వుండి వారికి సాయపడ్డవారికి ఈ బిరుదులు తప్పకుండా చెల్లుతాయి. మన కాలేజీకీ గవర్నమెంటుకీ దగ్గర సంబంధం లేనేలేదు. అంచేత యీ బిరుదు మన ప్రిన్సిపాలుగారికి ఏ సందర్భంలో యిచ్చేరో నాకు బోధపడ్డంలేదు. ఇటువంటి బిరుదులవల్ల సంఘంలో వారి హోదా హెచ్చుతుంది. అంటే వారికళ్లనేత్రాలు వస్తా యన్నమాట. మన వృత్తి కేవలం జ్ఞానప్రబోధం. అనగా, ప్రజల విజ్ఞానాన్ని వృద్ధి నొందించి, వారికి జ్ఞాన వినయాలు చేకూరేటట్టూ, అరిషడ్వర్గాలు నశించి నిరాడంబరజీవితమార్గం వారికి లభించేటట్టూ చూడవలసినవాళ్లం మనం. అటువంటిమనం యీ గౌరవ బిరుదకామాంధత్వంలో పడిపోగూడదు. మనకే యిటువంటివని కూడ దంటే, మనకి కులగురువులాంటివా రయిన మన ప్రిన్సిపాలుగారికి యిది ఎంతగా వర్తిస్తుందో వేరే విస్తరించి చెప్పనక్కర్లేదు. కాబట్టి, యీ "గౌరవం" వారికి కలిగినందుకు మనం ఎలా సంతోషించగలమో నాకు దురవగాహంగా ఉంది. ఈ సంఘట్టన దైవికం; మిక్కిలి శోచనీయమైనదీని. కనక, మనం అందరం కలిసి ప్రిన్సిపాలుగారికి మన సానుభూతి తెలుపుతు చేస్తూ కేబిల్ యిస్తే బాగుంటుం"దన్నాడు.

బస. అంతే. ఆకూడోవారం తిరక్కుండా ప్రొఫెసరుకి దేవిడీమన్నా!!

వారసులు

[7 వ పేజీ తరువాయి]

లలో, కొమార్తెలకు వాటా ఈయవచ్చును. సర్వాస్తిలో వాటా ఈయవచ్చును. కొమార్తెలకు వివాహము చేయుట హిందువుల విధి అయియున్నది. ఆమె యింకొక యింటికోడలు అవుతుంది. గ్రామము వేరవుతుంది. ఆమెకు స్వయముగా వ్యవసాయము చేయు వసరు లుండవు. భర్తవారి ఔదార్యము మీద ఆధారపడియుండవలెను. వారిమీద నమ్మిక లేనియెడల, ఆస్తి క్రయముచేసి పైకం రాబట్టుకొనవలెను. కుటుంబ ఆస్తి, యితరులకు సంక్రమించు అవకాశములు ఎక్కువ ఏర్పడును. అర్థిక నిపుణులు, హింసూదేశపు, వ్యవసాయము, సమకంజ వేయుటకు కారణములు, హిందూసమష్టి కుటుంబము, చిన్నచిన్న చీలికలుగా భూములు విభజించుకొనుట, భూములకు తగు పోషణ, ఎరువు, మంచి విత్తనములు వేయు ఆర్థికపరిస్థితి లేకపోవుట మొదలయినవి కారణములుగ చెప్పుచున్నారు. ఇది నిజమే. ఒక్కొక్క ఆసామికి, 10, 20, 30, 60 సెంట్ల భూమియున్న యెడల, ఏమి బాగు చేయగలడు? వీటినే ఆర్థికముగా పనికిరాని భూము లంటారు.

ఉదరపోషణార్థము, ఏయుద్యోగమో సంపాదించి, యితరగ్రామములకు వెళ్లి, ఈ భూములను, కవుళ్లకు, పాలికి యిచ్చుచుందురు. వీరినే గ్రామములో లేనిభూస్వాము లంటారు. ఈతెగకు, కొమార్తెలుకూడా చెందుదును. యిట్టి పరిస్థితి, చెచ్చిపెట్టుట, దేశీయ ఆర్థిక ఔన్నత్యమునకు మంచిదాకి అను విషయము గమనించవలెను. ఆర్థికనిపుణులు తేల్చవలయును. కొమార్తె ఆస్తితీసికొని వెళ్లి సయెడల, కోడలు ఆస్తి దీసికొనవచ్చును, అనువాదన కలదు. కాని ఆస్తి వేర్వేరు గ్రామములలో ఉండును. రస్యాపద్ధతిని, కలెక్టివ్ సాగుబడి అవలంబించి, వాటాల ప్రకారము, అయిదేజు పంచిన యెడల బాగుంటుంది. అటుల పంచుటకు వ్యవసాయమునకు సహాయము, కృషి పనిచేయవలెను. కొమార్తెలు గ్రామాంతరములో ఉండువారు ఏవిధమయిన సహాయముచేసెదరో ఆలోచించవలెను. ఏకష్టము లున్నను స్త్రీకి ఆర్థికస్వాతంత్ర్యమిచ్చుటకు అభ్యంతర ముండకూడదు.

(2) దౌహిత్రుడు (కొమార్తెకొడుకు) (3) తల్లి (4) తండ్రి (5) సహోదరుడు (తండ్రికి కొడుకు) (6) సహోదరుని కొమారుడు (తండ్రికి కొడుకు కొడుకు) వీరందరు మొదటితరగతిలో 'అ' మొదలు 'ఉ' వరకు చెప్పబడిన వారసులు తరువాత వారసులయ్యెదరు.

రెండవతరగతి

(1) కొడుకుయొక్క కొమార్తె, (2) కొమార్తెయొక్క కొమార్తె, (3) కొడుకుయొక్క కొమార్తెయొక్క కొడుకు, (4) కొడుకుయొక్క కొడుకుయొక్క కుమార్తె, (5) కొడుకుయొక్క కొమార్తెయొక్క కొమార్తె, (6) కొమార్తెయొక్క కొడుకుయొక్క కొడుకు, (7) కొమార్తెయొక్క కొడుకుయొక్క కొమార్తె, (8) కొమార్తెయొక్క కొమార్తెయొక్క కొమారుడు, (9) కొమార్తెయొక్క కొమార్తెయొక్క కొమార్తె.

మూడవతరగతి

(తండ్రిసంతతి) (1) సహోదరుని కొమారుని కొమారుడు, (2) చెల్లెలు, (3) చెల్లెలి కొమారుడు, (4) సహోదరుని కుమార్తె, (5) చెల్లెలి కొమార్తె.

నాల్గవతరగతి

(నాయనమ్మ, తాతసంతతి)

(1) తండ్రియొక్కతల్లి, (2) తండ్రియొక్కతండ్రి, (తాత) (3) తండ్రియొక్క సహోదరుడు, (4) తండ్రియొక్క సహోదరుని కుమారుడు, (5) తండ్రియొక్క సహోదరుని కొమారునియొక్క కుమారుడు, (6) మేనత్త, (7) మేనత్త కుమారుడు.

అయిదవ తరగతి

(తాతయొక్క తల్లి; తాతయొక్క తాత సంతతి.)

(1) తాతతల్లి. (2) తాతయొక్కతాత. (3) తాతసహోదరుడు. (4) తాతసహోదరుని కొమారుడు. (5) తాతసహోదరుని కొమారునియొక్క కుమారుడు. (6) తాతయొక్క చెల్లెలు. (7) తాతయొక్క చెల్లెలి కుమారుడు.

ఆరవతరగతి

[తల్లి తల్లి, తల్లి తండ్రి; సంతతి] (1) అమ్మ అమ్మ (2) తల్లియొక్క తండ్రి (3) మేనమామ, (4) మేనమామ కుమారుడు, (5) మేనమామకుమారుని కొమారుడు, (6) అమ్మ చెల్లెలు, (7) అమ్మ చెల్లెలికొమారుడు.

వీరిలో వీరికి పోల్చివచ్చినప్పుడు కొన్ని సూత్రములనుబట్టి వారసత్వము నిర్ణయిస్తారు.

మొదటితరగతి ఒకటవ భాగములో కొంతమంది వారసులు "సైమల్టేనియస్" వారసు లని చెప్పి యుంటిమి. వీరికి ఏవాటాలప్రకారము ఆస్తి వస్తుందో వివరింపబడినది.

(1) వితంతువు, లేక వితంతువులందరికి కలిపి ఒకవాటా (2) యిదివరలో, విడిపోయినను, సుష్టిగాఉన్నను, ప్రతికుమారునికి ఒక వాటా-కొమారుడుచనిపోయి, మనుమడు, మనిమనుమడువున్నా వీరికి ఒకవాటా మాత్రమే వచ్చును. అనగా కొమారుడు చనిపోయినయెడల వారిస్థానే వారిసంతతికి ఒకవాటావస్తుంది.

(3) వివాహిత, అవివాహిత, గొప్ప, బీద, సంతతి, నిస్సంతతి అను విచక్షణలేక, ప్రతికొమార్తెకును సగమువాటా వస్తుంది.

అనులపద్ధతికి అభ్యంతరము లేనియెడల, వాటాలకు అభ్యంతరము ఉండకూడదు.

కథలుగాథలు

2 వ పేజీ తరువాయి

1509 మొదలు 1529 వరకూ విద్యానగరం రాజధానిగా కటకం మొదలు కన్యాకుమారి వరకూ గల దక్షిణదేశాన్నంతా ఏకచ్ఛత్రంగా పరిపాలించిన శ్రీ కృష్ణదేవరాయల వారికాలంలో విజయనగరం చక్రవర్తుల రాజధానులలోనే ఒక నాట్యశాల, ఒక వృత్యశాల వుండేవి. అందులో నాటకాలను ప్రదర్శించేరు. రాయలవారే సంస్కృతంలో జాంబవతీకల్యాణం అనే నాటకాన్ని రచించి శ్రీవిరూపాక్షస్వామివారి వసంతోత్సవ సమయములో ప్రదర్శింపజేశారని ఆనాటకంలోనే వుదాహరింపబడింది.

రాయలవారి రాజవాసస్త్రీలు ఇరవైలకు కనబడకుండానే అక్కడ ప్రదర్శింపబడే నాటకాలను చూచి ఆనందించడానికి తగిన ఏర్పాటు లుండేవి.

ఆ కాలంలో సంస్కృతే నాటకాలను రాజధానులలోనే ప్రదర్శించేవారు. జన సామాన్యాన్ని ఆకర్షించే యక్షగానాలను పట్నాలలోనూ పల్లెలలోనూ ప్రదర్శించేవారు. ఈ యక్షగానాలనేవి దేశభాషలలో నుండేవి.

వీటిలో ఎక్కువగా పాట లుంటవి. పద్యనటులు అనేకవాద్యవిశేషాలమధ్య ఆ పాటలను పాడుతూ నృత్యంచేస్తూ అభినయించేవారు. ఒకపాత్ర ప్రవేశిస్తూ తాను ఎవరో చెప్పుకుంటూ ఒక పాట పాడే పద్ధతి ఇప్పటి వీధినాటకాలలో కూడా కనపడుతూనే వుంది.

కృష్ణదేవరాయలవారి కాలంలో రచించబడి ప్రదర్శించబడే యక్షగానా లేవీ ఇప్పుడు కనబడడం లేదుగాని "తాయికొండనాటకమ"నే ఒక నాటకమున్నూ, "గంగావతరణము"నే ఒక నాటకమున్నూ ఆ కాలంలో వున్నట్లు చరిత్రాధారాలు కనబడుతున్నవి.

తరువాతి ఒక సంవత్సరాలకు తంజావూరును పరిపాలించిన తెలుగు నాయకుల ఆదరణాంద రచించబడిన యక్షగానాలు మాత్రం ఇప్పటికీ నిలిచిఉన్నవి. అలాంటివి ఒక సందర్భాలా సరధ్వతీమహాలుగ్రంథాలయంలో కనబడుతున్నవి.

ఆ కాలంలో నాటకాలను ఆడేవారిలో స్త్రీలు పురుషులు కూడా వుండేవారు. సర్వసాధారణంగా ఈ నటీనటులు కళోపాసకులుగా వుండేవారు. ఇలాంటి నాటకాలాడే వారి "మేళా"లున్నట్లుకూడా అప్పటి గ్రంథాలవల్ల కనపడుతూ వున్నది.

రంగస్థలంమీద ఇప్పటిలాగనే ఒక తెర వుండేది. తెరలోనుంచి పాత్రధారులు వెలువడి వచ్చేవారు. వారు నకరకాల వేషాలను వేసేవారు. రంగస్థలమువిూద సంగీతపది, వైలాసనర్తనము, ఉద్యానవనములు, అడవులు, వన్యమృగములు, పశుపక్ష్యాదులు కన్నులకు కట్టినట్లు ప్రదర్శించేవారట.

పాత్రధారులు తమతమ వేషాల కుచితములైన దుస్తులు, ఆభరణాలు ధరించేవారు. నవరత్న ఖచితములైన బంగారు నగలలాగ కనబడేటట్లు లక్కతోను, రంగుతోను, పరకు తేరుతోను ముచ్చిపని చేసిన దుస్తులను తయారుచేసి వాటిని ధరించేవారు. వీణమొదలయిన వాద్యములతో కొందరుస్త్రీలు గానం చేయడంతో నాటకం ప్రారంభమయ్యేది. తరువాత సూత్రధారుడు రంగస్థలంమీదికి వచ్చి నాందీపద్యములను నడివి, నాటకం పేరు, నాటకాన్ని రచించిన కవిపేరు చెప్పి, తెరవెనుకకు వెళ్లగా పాత్రధారులు ప్రవేశించేవారు. నాటకప్రదర్శనం ముగిసిన తరువాత సభాసదులు నాటక మాడినవారిని సమ్మానించేవారు.

ఈవివరా లన్నీ పింగళి సూరనార్యుని ప్రభావతీప్రద్యుమ్నంలో ఉదాహరించబడినవి. పింగళి సూరన కృష్ణదేవరాయల తరువాత కొంతకాలంవరకూ జీవించి యున్నట్లు శాసన దృష్టాంతరా లున్నవి:

ప్రభావతీప్రద్యుమ్నంలోనేగాక ఇంకా ఆకాలంనాటి అనేక ప్రబంధాలలోకూడా నాటకప్రదర్శనాలనుగురించి వివరాలున్నవి. కందుకూరి రుద్రకవి రచించిన నిరంకుశోపాఖ్యానంలో "తరుణయౌవనలక్ష్మి" నర్తనము సూపె, నధికతరమైన తెరతీసి నంతలోనె, బిత్తరముజూపు పాతికరత్తెలోలె" అనే పద్యభాగంలో రంగస్థలంమీది తెర వర్ణించబడింది. మనుచరిత్రలోను, వసుచరిత్రలోనూకూడా నాటకశాలలు పేర్కొనబడియున్నవి.

1514 వ సంవత్సరంనాటి ఒక శాసనములో "తాయికొండనాటకము"ను బహురమ్యంగా ప్రదర్శించే చేగయ్య కుమారుడైన "నట్టువ నాగయ్య"పేరు పేర్కొనబడియున్నది. పోతవరగ్రామకాపురస్తుడు నట్టువ తిమ్మయ్య కొమార్తెయైన ఒక నర్తకిపేరు కూడా వుదాహరించబడియున్న దని డాక్టరు సేలటూరి వెంకటరమణయ్యగారు విజయనగర రాజ్యముయొక్క మూడవరాజధానులైన రాజధానియున్నారు. (చూడు Studies in the history of the third Dynasty of vijayanagara pp 412)

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి
సుందరి ఎలిగ్జిర్
SUNDARI ELIXIR
ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.
కిమిష్టు అందరిపట్ల దొరుకును
K. S. Mehta & Co, Madras
హైదరాబాదు పేటంట్లు
సెంట్రలు మెడికల్ స్టోర్సు, సికిందరాబాదు.

వెయ్యిమంది వివాహితలు
భర్తలరాకకై తలవాకిలే ఇల్లుచేసుకున్నారు

లండన్, అక్టోబరు 25: వివాహంచేసుకొని, భర్తలను కదనరంగానికి పంపిన వెయ్యిమంది వయస్సులోవున్న పడతులు తమకు కబురులనుతుక్కుచే ముగిసె ఇక తీరే ఎత్తు కనిపించటంలేదనీ, తమ భర్తలు యుద్ధంలోకివెళ్లి చాలాకాలమైనా సెలవు ఇవ్వకుండా వుండటం అన్యాయమనీ తమ భర్తలచూచే భాగ్యం తమకు ప్రాప్తించ వెయ్యివలసిందనీ చర్చిలుప్రధానికి మొరలిడుతూ ఒక దరఖాస్తు దాఖలు చేసుకున్నారు. నిజానికి సైనికులు తమ భర్తలు పనిచేసేకాలం మూడేండ్లకుట్టగించవలసిదనిగూడా వారికి విన్నవించారని డెయిలీమెయిల్ వ్రాస్తోంది.

బెజవాడ చేకాకితపు పరిశ్రమ

పామిసుకబిషనునభ్యుల తనిఖి

బెజవాడ, అక్టోబరు 27: ఫామిసుకమిషను అధ్యక్షుడు సర్ జాన్‌వుడ్ హీడ్‌గారు ఇతరసభ్యులు నేటిదినం బెజవాడలో ప్రభుత్వంవారు స్థాపించిన చేకాకితపు పరిశ్రమ స్థానమునకు వెళ్లి పరిశ్రమ నిపుణులు టి. వెంకాబిగారు పీఠికి స్వాగతమొసగి పరిశ్రమయాత్రలను చూపి ఉత్పత్తికి సంబంధించిన అన్ని వివరాలు తెలిపిరి. ఈ పరిశ్రమ జయప్రదంగ కొనసాగవలెనని సభ్యులు ఆశీర్వదించిరి. (స్వ. వి.)

నెరసిన వెంట్రుకలు

రంగులు వాడవద్దు. మా వాసవనూనె వాడి నెరసిన మీ వెంట్రుకలను 60 ఏండ్ల వరకు నల్లపడుచుట్లుచేసికొనుడు. మీకంటి చూపుగూడ బాగుపడును. తలనొప్పి నయమగును. తల కొంచెంగా నెరిస్తే రు 2-8, యింకా కొంచెం యెక్కువగా నెరిస్తే రు 3-8, తలంతా నెరిస్తే రు 5 లు బుట్టికొనుడు. మా మాట పనిచేయకపోతే ఖరీదు రెండింతలు డబ్బు వాపసుచేస్తాం.

Vaidyaraj AKHIL KISHORE RAM,
No. 34, P. O. Katrisarai (Gaya).

తస్మారి ష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం. టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.
లోకల్ స్టాకిస్టులు:
రవి అండ్ కో, బందర్ వీధి, మద్రాసు.

బహిష్టు నిలిచిపోయిన డా॥ ఖాదిగారి "త్రిఫాల్" మాత్రలతో తప్పక బహిష్టు సక్రమముగా జరుగును. నిరపాయకరమైనది. నీసా ఖరీదు రు 5-8-0 ఇద్దఫలసలోసు వ్రాయుడు

B. C. SERVICE 42 (A. P.) Church gate Street, Fort, Bombay (T. No, 21343)

Charming



IT WORKS LIKE A MAGIC WAND ON THE SKIN IF USED REGULARLY AFTER BATH AND BEFORE GOING OUT FOR A WALK. MAKES THE SKIN SOFT AND DELICATE, & IS SWEETLY FRAGRANT IT IS VERY POPULAR AMONGST MODERN LADIES & THEIR CHILDREN. TRY ONCE AND BE CONVINCED OF IT'S MAGIC EFFECTS.

AVAILABLE AT EVERY BIG STORE OR CHEMIST.

Mfd by:
THE NATIONAL TRADING CO.
MANGALDAS Rd BOMBAY. 2. TELE 33868
ఆంధ్ర, దక్షిణదేశాలకు ఏజంట్లు:
కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

జాతకఫలములు

జననవేది జననకాల పుటియలుగాని, ప్రస్తుత యింటిమించు వయస్సుతో 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు, కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 పలములు బ్రాని రు 2/4/- లుకు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకముకు సంబంధించినవి) గాని ఒక సంవత్సర మాన ఫలములకుగాని రు 1/4/- లు అగును. (తాయెత్తులు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,
గోపాలపురం & పోస్టు (వయా) తణుకు. (ఎం. ఎస్. ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

నవయౌవనము

ఘనపుష్టికి, శారీరశక్తికి రమణవిలాసిని యుక్తమైనదనుటకు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు. 1/4-

మదనమంజరిఫార్మసీ, 184, బైనాబజారు, మద్రాసు.
ఏలూరు.—గార్డన్ మెడికల్ స్టోర్సు,
రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—లాండే బ్రేడింగు కంపెని.
పోలూరు:—కే కి మెడికల్ ఎంపోరియము.
బల్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రాక్టరు.
తిరుపతి:—త్రిలింగ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్.
ఉరవకొండ.—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

సంకీర్ణ మూలికావస్త్రుల వారి
వీరవర్ధని
వృద్ధులకును నపుంసకులకును అమోఘౌషధము
అమృతధన నిలయము, బెజవాడ

చౌకధనము! గిరాకి వస్తువులు!!
యుద్ధకాలపు వైపరీత్యము.

మితవ్యయము నవలంబించి అదనపు ధనమును కూడబెట్టినచో యుద్ధానంతరం మెక్కువ విలువ రాగలదు.

మిత వ్యయముతో నడిపించబడుచున్న
హిందూస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
మచిలీపట్టణము.

లో భీమా చేసి మీ అదనపు ధనమును సద్వినియోగపరచుకొనుడు.

అన్ని జిల్లాల లోను ఏజంట్లు కావలెను.

వివరములకు ప్రధాన కార్యాలయముకు వ్రాయుడు.

బందరు, 12-10-1944. } తాడేపల్లి శ్రీరాములు, మేనేజింగు డైరెక్టరు.

ఆంధ్ర రహట్ 60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



బలిష్ఠమైన పనిముట్లు! హెచ్చు మన్నిక!

చక్కని పనితనము! ఖర్చులేని నడక!! సరసమైన ధర!!!

ఆలీజు వ్యవసాయదారులకు నారింజరోడులకును, పసుపురోడులకును, దొగాకురోడులకును యెంతలోతు బావులలోనుంచి దైనను సులభముగా నీరురోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా అనుకూలమైన విషయ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను కాలెడ్లుగాని, మన్నురోడుటగాని పని చేయుటవల్ల మూడు మైళ్ల దూరపు నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను నడుపుటకు ప్రతిరోజు కిరసనాయిలు బొగ్గిరేటింగు ఆయిల్ మొదలగు ఇంధనములు వేయనక్కరలేదు. పొలములో యెరువులు చల్లుటకు ఉపయోగపడుచున్నది. బాలబ్రతికేయుటకు అనువైనది. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 అంగుళం బోర్లకు నలు దానిలోపలనుబట్టి యిచ్చుబడును. నాలుగుబోరలు యిచ్చునలో రోడు నాలుగు మైళ్ల నీళ్లు రెండు దొడ్డుల లోనే వచ్చును.

తయారుచేయువారు:
డైమెండు మెషీనరీ మాన్యుఫాక